08-03Pg1fB 1 GNT_08-03Pg1fB.qxd 07/Mar/26 11:45 PM Page 1

సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
మహిళకు గౌరవం... ఆంధ్రకు వైభవం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 36 పేజీలు: 12 వెల: 8.00

సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
మహిళకు గౌరవం... ఆంధ్రకు వైభవం

## సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ
## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

HAPPY WOMEN'S DAY
#GiveToGain



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వేచ్ఛ, అభ్యున్నతి కోసం**

## గౌరవ ముఖ్యమంత్రి
## శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో

సెర్ప్, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖలతో పాటు వివిధ కార్పొరేషన్‌ల ద్వారా
రాష్ట్ర మహిళలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదిగేలా
ఎన్నో పథకాలను, కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోంది ప్రభుత్వం

- ప్రతీ మహిళా పారిశ్రామికవేత్త కావాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా 2025-26లో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దింది ప్రభుత్వం
- మహిళలకు రూ.38,000 కోట్ల ఆర్థిక రుణసాయం అందించింది
- 2026-27 సంవత్సరానికి 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళలకు అవసరమైన ఆర్థిక సాయం, శిక్షణ అందించే దిశగా వివిధ పరిశ్రమలు, సంస్థలతో 36 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాం
- తల్లికి వందనం: రూ.10,090.74 కోట్లతో 67,27,164 మంది విద్యార్థుల చదువుకు సాయం
- స్త్రీ శక్తి: ఏడాదికి రూ.2,963 కోట్లతో ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. దీని ద్వారా ఇప్పటివరకు 50 కోట్ల ప్రయాణాలు
- రాష్ట్రంలోని 1.08 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఏడాదికి 3 సిలిండర్ల పంపిణీ ఇప్పటివరకు 3.74 కోట్ల సిలిండర్ల పంపిణీ
- మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, మహిళా కానిస్టేబుళ్లుగా 993 మంది ఎంపిక
- కేంద్రంతో కలిసి సర్వైకల్ క్యాన్సర్ నుండి ముందస్తు రక్షణగా బాలికలకు ఉచిత వ్యాక్సిన్ ఇస్తున్నాం

#GiveToGain

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**మహిళకు గౌరవం... ఆంధ్రకు వైభవం**

# భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 7,ప్రభాతవార్త:** భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేవిధంగా శ్రీ షిరిడి సాయి సేవా మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో నడుస్తున్న కళ్యాణ మండపాన్ని దాతల సహకారంతో ఆధునీకరించారు. ఈ ఆధునీకరించిన కళ్యాణ మండపానికి గౌరీ శంకర కళ్యాణ



మండపంగా నామకరణ చేశారు. ఆధునీకరించిన కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో ఆడంబరాలు ఎక్కువైనందున ఈ కళ్యాణ మండపాన్ని ఆధునీకరించి వసతులు కల్పించడం శుభపరిణామమన్నారు. పొన్నూరు పట్టణంలో మొట్టమొదటి బాబా మందిరం ఇది కావడం విశేషమన్నారు. భక్తులు కూడా ఇక్కడకు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని కోరారు. ఆధునీకరించిన కళ్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిటి సభ్యులు కూడా ఆధునీకరించిన కళ్యాణ మండపం సేవలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చినప్పుడే ఏ కార్యక్రమాలైన విజయవంతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిసేవా మండలి ఛైర్మన్ నర్రాజు మధుసూధనరావు, కార్యదర్శి ప్రసాద్, బాబామందిరం స్థలదాత ఆలపాటి శ్రీనివాసరావు, నాయకులు పరాశరం రంగవల్లి, షేక్‌బాజ్జీ, శిఖాకొల్లి గుర్నాధరావు,మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు,బండ్లమూడి బాబూరావు, ఆరెప్రసాద్ తదితరులున్నారు.

# భవనం రిజిస్ట్రేషన్‌లో అవకతవకలు

## -కొలతల విలువ తగ్గించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి.. -నష్టపోయిన బాధితుడు.

సత్తెనపల్లి, మార్చి 7 ప్రభాతవార్త: కంచె చేను మేసిన చందంగా నెలకొంది పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ , రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వాహకుల పరిస్థితి.. ఓ భవనం రిజిస్ట్రేషన్ విషయంలో కొలతలు తగ్గించి స్టాంపు డ్యూటీ కూడా తక్కువ కట్టడంతో ప్రభుత్వ ఆదాయం గండిపడటంతో పాటు ఒకపక్కా బాధితుడికి వచ్చే సరైన ధర రాకపోవటంతో తీవ్రంగా నష్టపోవాల్సి



వచ్చింది.. బాధితుడు తొండపి కృష్ణ కిరణ్ చెప్పిన ప్రకారంగా వివరాల్లోకి వెళ్తే... ముప్పాళ్ల మండలం మాదల గ్రామానికి చెందిన తొండపి కృష్ణ కిరణ్ కు సుమారు 4.5 సెంట్లు స్థలం ఉంది.. ఈ స్థలంలో భవనాన్ని నిర్మించుకోవాలని రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ను సంప్రదించారు. 2014లో రూ.20 లక్షలు కన్స్ట్రక్షన్ ఋణంలో రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ అంటూ తీసుకొని రూ.18 లక్షలు ఇవ్వటంతో వాటితోనే రెండు స్టేర్ల బిల్డింగ్ 2016 వ సంవత్సరం డిసెంబర్ నెల నాటికి భవన నిర్మాణం పూర్తయింది. నెలకు రూ. 20 వేలు వాయిదా చొప్పున సుమారు 2019 వరకు చెల్లించిన కిరణ్ ఆ తరువాత కుటుంబ ఆర్థిక పరిస్థితి, సరైన వ్యాపారాలు లేక చెల్లించలేకపోయారు. దింతో బ్యాంక్ మేనేజర్ ఉన్నవ మురళి మోహన్ భవనాన్ని ఈ నెల 2 న వేలం పాట నిర్వహించి ఈనెల 6 న అదే గ్రామానికి చెందిన కాసిన తులసమ్మకు రిజిస్ట్రేషన్ చేశారు.

**తిలా పాపం తలా పిడికెడు...**

ఈ భవనం ఈవేలం నుంచి రిజిస్ట్రేషన్ వరకు జరిగిన ప్రక్రియలో అవకతవకలపై తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ఆరోపణలు వెలుగుతున్నాయి. సాధారణంగా ఈ వేలం నిర్వహించే సమయంలో ఈ వేలం నోటీసు నందు ఆస్తి వివరాలు క్లియర్ గా తెలియచేయాలి గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ ఎంతా ఎస్ ఎఫ్ టి చూపాలి. అంతేకాకుండా ఈ వేలం లో ఎక్కువమంది పాల్గొనేలా చూడాల్సిన అవసరం ఉంది. అయితే నామ్ కే వాస్తుగా వేలం వేసి తనకు తెలిసిన వారికి భవనం వచ్చేలా చేసినట్లుగా బాధితుడు ఆరోపిస్తున్నాడు. అంతేకాకుండా ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి రిజిస్ట్రార్ దస్తావేజు లో ఇంటి ఆర్సీసీ రెండు స్లాబులు కలిపి 1180 ఎస్ఎఫ్ టి అని రాశారు. వాస్తవంగా గ్రౌండ్ ఫ్లోర్ సుమారుగా 1500



ఎస్ఎఫ్ టీ, ఫస్ట్ ఫ్లోర్ 1500 రెండూ కలిపి సుమారు 3,000 ఎస్ఎఫ్ టి ఉంటుంది.. అయితే కొలతలు విలువ కుదించి రాయటం వలన ప్రభుత్వానికి రావలసిన స్టాంప్ డ్యూటీ నష్ట పోగా అసలు యజమానికి చాలా నష్టం కలిగింది. గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఈ ఇల్లు సుమారు రూ.60 లక్షలు వరకు ధర ఉంటుందని ఎవరికి చెప్పకుండా ఇలా చేశారెంటీ అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంలో యాజమాన్యం కి రావాల్సిన సరియైన ధర విషయం లో ను నష్టం వాటిల్లే విధంగా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కృష్ణ కిరణ్ డిమాండ్ చేస్తూ ఉన్నారు.

**తన దృష్టికి వచ్చింది పొరపాటున సరి చేస్తాను....**

సాధారణంగా ఈ స్థలానికి లింక్ డాక్యుమెంట్ లేకపోవడం.. దీనికి తోడు బ్యాంకు మేనేజర్ ఈ వేలం ల్లో అమ్మిన వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయిస్తూ ఉండటంతో భవనం కొలతలు సరిగా చూడలేదు.. మరోసారి ఆ భవనం కొలతలు పరిశీలించి తప్పు దొర్లి ఉంటే పరిష్కరిస్తాను.- **పద్మావతి.. ఇన్చార్జి రిజిస్ట్రార్, సత్తెనపల్లి.**

**అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చు:**

బ్యాంక్‌కు లోన్ సమయంలో 1180 ఎస్ఎఫ్ టీ లో మాత్రమే బిల్డింగ్ నిర్మిస్తామని ప్లాన్ ఇచ్చారని. ఆయన అదనంగా కట్టుకున్న దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు.. కొలతలు తక్కువ చూపించి రిజిస్ట్రేషన్ చేయటంతో నష్టపోయామని అనుకుంటే కోర్టుకు వెళ్ళొచ్చని మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.-**ఉన్నవ మురళి మోహన్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్.**

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

## డాక్టర్ పర్వతనేని నాగ శ్రీ హరిత

**వట్టిచెరుకూరు, మార్చి 7, ప్రభాతవార్త :** సమాజంలో విభిన్న పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ దేశ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న మహిళల కృషి అనిర్వచనీయమని కిమ్స్ శిఖర హాస్పిటల్ ఎండి డాక్టర్ పర్వతనేని నాగ శ్రీ హరిత అన్నారు. మండలంలోని యనమదల గ్రామ వద్దనున్న కిట్స్ అక్షర ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగ శ్రీ హరిత హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మహిళా హక్కులను



పరిరక్షిస్తూ వారికి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశ భవిష్యత్తులో నేడు మహిళలు పోషిస్తున్న అసాధారణ విజయాలు, అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పురోగతి సాధించడాన్ని ఆమె కీర్తించారు. మహిళా సాధికారతకు మద్దతుగా నిలవడం సామాజిక అవసరం, బాధ్యతగా ఉందన్నారు. కుటుంబాలు, సంస్థలు, సమాజ పురోగతిలో మహిళల పట్ల అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల నుండి తమను తాము రక్షించుకోవాలన్నారు. అంతేకాకుండా బాధ్యతాయుతమైన ప్రవర్తనతోనే ఇతరులకు మార్గదర్శకంగా ఉండవచ్చు అని సూచించారు. ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమాజంలో నేడు పెద్ద సమస్యగా మారిన సైబర్ క్రైమ్ హింసకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాల్సిన కర్తవ్యం నేటి యువత, విద్యార్థులపై ఉందన్నారు. అన్ని రంగాల్లో పురోగతి స్త్రీల పాత్ర మూలంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరుస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. విద్య ద్వారా మహిళలు



మరింత శక్తివంతంగా ఎదగగలరని పేర్కొన్నారు. మహిళా సాధికారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర మరియు ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ రామకోటయ్య, వివిధ శాఖల హెచ్ఓడి లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాకథాన్‌లు విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా మారుస్తాయి

**వట్టిచెరుకూరు, మార్చి 7, ప్రభాతవార్త :** హ్యాక్థాన్‌లు విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా మారుస్తాయని కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని



లక్కయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎల్ఓటి ఏఐ హ్యాకథాన్ 2026ను రెండవ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెక్నో ఫ్యూచర్ ఇండియా సీఈఓ శివ హాజరై మాట్లాడుతూ.. భారతదేశ భవిష్యత్తును నిర్మించడంలో ఇటువంటి హ్యాకథాన్‌లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యువత ప్రతిభను ప్రపంచానికి ప్రదర్శించడానికి ఇది ఒక అద్భుతమైన వేదికని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, సాంకేతికత ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం, యువతలో సృజనాత్మకతను పెంపొందించడం ఈ హ్యాకథాన్ యొక్క ప్రధాన లక్ష్యమని వివరించారు. విద్యార్థులు భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ ప్రాజెక్ట్ కు జ్యూరీ సభ్యులుగా అలోంజో ఏఐ కంపెనీ మేనేజర్ నవీన్ చెరుకుపల్లి మరియు హైదరాబాద్‌లోని జెన్ ప్యాక్ట్‌లోని ప్రాసెస్ డెవలపర్ ప్రవల్లిక సన్నిదానం, టిఎఫ్ఐ లిమిటెడ్‌లోని అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ కావలి తేజ విద్యార్థులచే ఆవిష్కరించబడిన ప్రదర్శనలను క్షుణ్ణంగా పరిశీలించి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బృందానికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డిఎస్ హెడ్ డాక్టర్ ఎన్.హరికృష్ణ, వివిధ శాఖల హెచ్ఓడిలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పెంచిన సెమిస్టర్ ఫీజులను తగ్గించాలి: ఏఐఎస్ఎఫ్

**ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, మార్చి7, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో సెమిస్టర్



ఫీజుల పెంపు సరికాదని పెరిగిన ఫీజులతో విద్యార్థులతో అధికభారం పడుతుందని ఏఐఎస్ఎఫ్ ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం ఏఐఎస ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వీసి ఆచార్య కె.గంగా ధర రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ఫీజుల పెంపుదల సరికాదన్నారు. కార్యదర్శి అఖిల్ మాట్లాడుతూ ఫీజుల పెంపువల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని వాపోయారు. మహిళా కార్యదర్శి అంజలి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఫీజులను తగ్గించి మహిళా విద్యను ప్రోత్సహించాలని కోరారు. లేకుంటే విద్యార్థినులు విద్యకు దూరమౌతారని వీసి దృష్టికి తీసుకెళ్ళారు. వీరి వినతిపై వీసి స్పందిస్తూ ఫీజులను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు. ఈ సందర్భంలో నాయకులు నాసరయ్య, రాజేష్, నాగరాజు, వసంత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సత్కారం

**గుంటూరు విద్య మార్చి 7 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా



దినోత్సవం సందర్భముగా ,నెహ్రూ నగర్ శ్రీవికాస్ విద్యా సంస్థల ఆవరణలో మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి., విద్యా సంస్థ నందలి మహిళా ఉపాధ్యాయినిలకు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులకు శ్రీవికాస్ విద్యా సంస్థ లోని తల్లి తండ్రుల సంఘం పెద్దల ఆధ్వర్యములో ఘనంగా సత్కారం జ రి గి ం ది . , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్: దాసరిరాజా మాష్టారు హాజరైనారు. సమాజంలో సగభాగ మున్న మహిళలను ఆర్థికంగానూ, విద్యా పరంగానూ ప్రోత్సహించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,రానున్న రోజుల లో మహిళ్లా బిల్లు రూపంలో మరిన్ని మెరుగైన అవ కాశాలు మహిళలకు అందుతాయని, రాజకీయంగా కూడా మహిళలు ఎంతో ఎత్తుకు ఎదిగే అవకాశాలు లభించే రోజులు దగ్గరలో ఉన్నాయని, సమాజం ఎదుర్కొంటున్న అనేక రుగ్మతల పరిసరానికి మహిళలు 100 శాతం విద్యావంతులు అవ్వబలసిన అవసర ముందని రాజా మాష్టారు పేర్కొన్నారు.

# వాల్మీకి రామాయణంలో హనుమత్ వైభవంపై ప్రవచనం

**గుంటూరు కల్చరల్,మార్చి 7,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై పిఎస్ఆర్ ఆంజనేయప్రసాద్,గిరిబాల దంపతుల స్మృత్యర్థం శ్రీమన్నారాయణవఝర్తి హనుమత్ వైభవంపై అధ్యాత్మిక ప్రవచనం 5రోజులపాటు కొనసాగిస్తున్న క్రమంలో ప్రవచనాన్ని ప్రారంభిస్తూ సీతా వినియోగంతో శ్రీరామలక్ష్మణులు అరణ్యంలో గాలిస్తున్న సమయంలో,మలయ పర్వత ప్రాంతంలో నివసిస్తున్న వానరరాజు సుగ్రీవుడు ఆంజనేయునితో ఇలా అన్నారు.అన్న వాలీ ఎవరినో మారువేషంలో మన ఉనికిని తెలుసుకోవడానికి పంపారని భయం వ్యక్తం చేసినప్పుడు రామాయణంలో ఆంజనేయ స్వామి పలికిన మొదటి మాట భయం వలదు,నేను వెళ్ళి



వివరాలను తెలుసుకొందునని ఆంజనేయస్వామి అన్నారన్నారు. మొట్టమొదటిగా మారువేషంలో రామలక్ష్మణులను సందర్శించి సుగ్రీవుడు ధర్మాత్ముడని,అన్న వాలి వల్ల బాధితుడైనాడని అన్నారు.లక్ష్మణుడు తన పరిచయ వాక్యాలను తెలుపుతూ దశరథ పుత్రుడు శ్రీరాముడు మాఅన్న అని,నేను లక్ష్మణుడనని పరిచయం చేసుకున్నారన్నారు.ఆంజనేయ స్మరణం నిర్భయత్వానికి నిదర్శనమన్నారు.భయాన్ని కలిగించేది అజ్ఞానం,పోగొట్టేది జ్ఞానం అన్నారు.నిరంతరం స్వామిని విస్మరించకుండా స్మరించడమే మోక్షానికి మార్గమన్నారు.శ్రీరామలక్ష్మణులకు,సుగ్రీవునకు అగ్నిసాక్షిగా స్నేహాన్ని కూర్చినవాడు హనుమంతుడు అన్నారు.తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. పి.రవికిషోర్,హైమానంద్‌లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధే ధ్యేయం

**గుంటూరు విద్య మార్చి 6 ప్రభాతవార్త :** గుంటూరులోని సంపత్ నగర్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు సమగ్ర అభివృద్ధిని అందించే



లక్ష్యంతో విజ్ఞాన విహార పాఠశాల అనే కొత్త విద్యా సంస్థ యొక్క భూమి పూజ జరిగినది. పాఠశాల చైర్మన్ డాక్టర్ వి. రఘురామ్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి ఎ.వేణుగోపాల్ నాయు డు, ఆర్ఎస్ఎస్ ప్రాంతీయ ప్రచారక్ విజయ ఆదిత్య , సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్ మరియు ప్రాంత సహ కార్యవహ్ యుగంధర్ వంటి విశిష్ట అతిథుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ఆధునిక అభ్యాస పద్ధతులతో కలిపి విలువ ఆధారిత విద్య యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యా నైపుణ్యం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ నిర్మాణం మరియు విద్యార్థులలో 21వ శతాబ్దపు నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందని యాజమాన్యం పేర్కొంది. సాంస్కృతికంగా పాతుకుపోతూనే ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన విద్యార్థులను పెంపొందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ కార్యక్రమానికి సంపత్ నగర్ మరియు నగరంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు భూమి పూజలో పాల్గొన్నారు. 202728 వ సంవత్సరానికి పాఠశాల ప్రారంభం కావచ్చు అని తెలియచేశారు

# తిరునాళ్లలో ఆయుష్ మెగావైద్యశిబిరం

**రాజుపాలెం, మార్చి7 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం,దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆరోగ్యమేళా మేగాఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎం శేఖర్ రాజు ఆర్ డి డి ఆదేశానుసారం క్యాంపు నిర్వహించారు. డాక్టర్లు ఆర్ శ్రీనివాస్, . పద్మావతి. డాక్టర్ సుధాకర్ వైద్యాధికారి ఆధ్వర్యంలో దేవస్థానానికి వచ్చినటువంటి భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను సుమారుగా 629 మంది ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్త చాప ము



మధుమేహం వ్యాధులను జీవనశైలి మార్పులతో ఆహారంలో పీచు పదార్థాలు చిరుధాన్యాలు మరియు ఔషధ మొక్కలతో ప్రదర్శించి వాటి ద్వారా కరపత్రాల ద్వారా పట్టణ సీఐ మరి పోలీసు అధికారులు ద్వారా పోస్టరు ఆవిష్కరించడం జరిగింది ఆయుష్ జీవనశైలి విడుదల చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ ఈ ఓ, దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్ మణికిష్ణ అధికారులు జెడ్ పి టి సి, ఏం పి టి సి, ఎం పి పి ,ఈ ఓ పాల్గొన్నారు. డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్ డాక్టర్ పద్మావతి మరియు సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య , యోగ టీచర్ల వెంకటరమణ రమేష్ కోటేశ్వరమ్మ భూక్య హనుమంతరావు నాయక్ పాల్గొన్నారు

# కోటేశ్వరమ్మ మృతికి ప్రత్తిపాటి సంతాపం

**చిలకలూరిపేట, మార్చి 7 ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గం, రూరల్ మండలం, కావూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్



నాయకులు మద్దాలి వెంకట స్వామి తల్లి గారైన కోటేశ్వరమ్మ ఇటీవల మరణించారు. శనివారం ఎమ్మెల్యే పుల్లారావు వారింటికి వెళ్లి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# పెర్సీ స్వరూపా శ్రీగిరికి ప్రత్తిపాటి నివాళి

## కుటుంబ సభ్యులకు పరామర్శ

**చిలకలూరిపేట, మార్చి 7, ప్రభాతవార్త:** ఎఎంజి ఇండియా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్



కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) ఇటీవల స్వర్గస్తులైనారు. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్‌లో గల నిరీక్షణ హోమ్‌లో ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేశారు.

# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

## -మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు

**చిలకలూరిపేట, మార్చి 7 ప్రభాతవార్త:** చిలకలూరిపేట: పట్టణ పరిధిలోని ప్రజలందరూ తమ పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని మున్సి



పల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు కోరారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పన్నుల వసూళ్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 31వ తేదీలోగా ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లలో వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, నిర్దేశించిన గడువులోగా పన్నులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, పట్టణంలోని వ్యాపార సంస్థల ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. మార్చి 31వ తేదీలోగా బకాయిలుచెల్లించాలి, దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పన్నులను త్వరితగతిన కట్టాలని సూచన, వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశం. ప్రజలు తమ బాధ్యతగా పన్నులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని, మొండి బకాయిదారులు కూడా వెంటనే చెల్లించాలని తెలిపారు.

# పేదల పెన్నిధి వంగవీటి రంగా ఆశయాలను కొనసాగిద్దాం : పన్నాస బుజ్జి

**నాదెండ్ల మార్చి 7, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో పేదల పెన్నిధి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత



వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఏపీ, తెలంగాణ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు పన్నాస బుజ్జి (కాళ్లపాలెం బుజ్జి) పిలుపునిచ్చారు.నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో పర్యటించిన ఆయన, అక్కడ ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ రంగా కేవలం ఒక వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని, సమాజంలోని నిరుపేదలు, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

# టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుపై చేసిన అసత్య ఆరోపణలను ఖండించిన చిలకలూరిపేట కాకతీయ సేవా సమితి నాయకులు

**చిలకలూరిపేట, మార్చి 7 ప్రభాతవార్త:** ప్రతి నెలలో 25 రోజులు పాటు తిరుమలలో ఉంటూ టిటిడి పరిపాలన క్రమ పద్ధతిలో పరుగులు తీపిస్తూ సామాన్య భక్తులకు స్వామి దర్శనం, వసతి, ప్రసాదాలతో మంచి సేవ చేస్తున్న టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ను అపఖ్యాతి పాలు చేయాలని పనికిమాలిన సోషల్ మీడియా పోస్టింగులతో జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్న పెయింట్ బ్యాచ్ కి తగు గుణపాఠం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ కాకతీయ సేవా



సమాఖ్య ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు తెలిపారు, చిలకలూరిపేట లోని ధనలక్ష్మి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జరిగిన అనేక అక్రమాలను టీటీడీ చైర్మన్ వీఆర్ నాయుడు వెలికి తీసి నిస్వార్థంగా సేవ చేస్తున్నారని అందుకే ఆయనపై బురద జల్లుతూ లడ్డు కుంభకోణం కేసులు ప్రక్కదో పట్టించడానికి వేసిన ఎత్తుగడే ఈ సోషల్ మీడియా ప్రచారం అని తెలిపారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటం చేతకాక ఏదో ఒక విధంగా బొకాయిస్తూ సోషల్ మీడియా ద్వారా ఎదుటి వాళ్ళ మీద ఎవరు దాడి చేసి తప్పించుకో వాలనుకోవడం దురదృష్టకరమన్నారు .సోషల్ మీడియాలో ఇటువంటి పోస్టులు పెట్టిన వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కాకతీయ సేవా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట కాకతీయ సేవా సమాఖ్య గౌరవాధ్యక్షులు తేల సుబ్బారావు, అధ్యక్షులు పి పూర్ణచంద్రరావు, సేవా సంస్థ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, హరిబాబు, తొండెప్ప వెంకయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులను మనోవేదనకు గురి చేస్తున్నారు: రామచంద్రారెడ్డి

**మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం చేస్తున్న ప్రచారంతో శ్రీవారి భక్తులకు మనోవేదనకు గురవుతున్నారని నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుమల వెంకన్న లడ్డూ కల్తీ నెయ్యి పేరుతో రచ్చ చేస్తున్నారన్నారు. ఈ ప్రచారం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిని వారి సంఖ్యపై ప్రభావం పడుతుందన్నారు.



ఇప్పటికైనా తిరుమలపై జరుగుతున్న రచ్చను వెంటనే ఆపాలని ప్రభుత్వానికి, ప్రధాన ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెంటచింతల పార్టీ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త



## పెదనందిపాడు దత్త సాయి ఆర్యవైశ్య హోటల్లో సిలిండర్లు సీజ్

**పెదనందిపాడు, మార్చి7, (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని దత్త సాయి ఆర్యవైశ్య హోటల్ నందు నిబంధనలకు విరుద్ధంగా గృహ ఉపయోగాలు వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్న సమాచారం మేరకు పత్తిపాడు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ శివశంకర్ శనివారం ఆగస్మిక తనిఖీ చేసి నాలుగు సిలిండర్లు సీజ్ చేసి హోటల్ యజమాని పై 6 ఏ. కేసు నమోదు కు సిఫార్స్ చేయనున్నట్లు తహసిల్దార్ శివశంకర్ తెలిపారు .



## గ్రంథాలయ పితామహుడు రమణయ్య సేవలు చిరస్మరణీయం

**కొల్లివర, మార్చి 7, ప్రభాతవార్త:** గ్రంథాలయాల అభివృద్ధికి కారకులైన అయ్యంగి వెంకటరమణయ్య సేవలు చిరస్మరణీయమని తూములూరు గ్రంథాలయ శాఖ అధికారి ముళ్ళపూడి సత్యమ్మ అన్నారు. శనివారం తూములూరు శాఖా గ్రంథాలయంలో అయ్యంగి వెంకట రమణయ్య వర్థంతి జరిగింది. వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యమ్మ మాట్లాడుతూ ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విలువైన గ్రంథాల ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# పరీక్షలు పక్కాగా జరగాలి

**బాపట్ల, మార్చి 7. ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. శనివారం బాపట్లలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా కేంద్రాలను ఆయన



ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలన్నారు

తొలుత పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ పరీక్షా విధానాన్ని పరిశీలించారు. ఈ కేంద్రానికి 35 మంది విద్యార్థులను కేటాయించగా, 28 మంది హాజరయ్యారని, 7 గురు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ కలెక్టర్ వివరించారు. అనంతరం గదుల్లోని సౌకర్యాలు, తాగునీరు వంటి అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.

**ఒకేషనల్ సెంటర్ పరిశీలన**

అనంతరం రైలుపేటలోని భాష్యం హై స్కూల్ను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో మొత్తం 235 మంది విద్యార్థులకు గాను, ఏకంగా 45 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సఖినా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీల విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్ వెంటనే పరీక్షా కేంద్రానికి చేరుకుని ఏర్పాట్లపై నివేదిక సమర్పించారు.

# మహిళల హక్కుల రక్షణకు చట్టాలు

రేపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:సమాజంలో మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు ఉన్నాయని రేపల్లె మండల లీగల్ సర్వీసెస్ కమిటి అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల చెప్పారు. శనివారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధించిన గృహ హింస నుండి కాపాడే చట్ట, కట్న నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, ప్రీ కన్సెప్షన్, ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు తమపై జరిగే అన్యాయాలకు భయపడకుండా చట్టపరంగా పోరాడాలని ఆమె సూచించారు. అవసరమైన ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిపివో సిచిత్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి.గిరిధర్, కార్యదర్శి యు.శ్రీనివాసరావు,




న్యాయవాదులు డి.ఎస్.హరికుమార్, జి.విజయకుమారి, పారా లీగల్ వాలంటీర్లు సి హెచ్.నాగమల్లేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు, అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శారదకు సత్కారం

**తెనాలి టౌన్, మార్చి7,(ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు, సామాజిక




సేవకురాలు, డాక్టర్ డి.శారద కి ఘనసత్కారం చేశారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన ఈ సభలో, మునుపెన్నడూ లేని విధంగా ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారిచే డాక్టర్ శారద ని సన్మానించుకోవటం చాలా సంతోషదాయకమైన విషయంగా చెప్పుకోవచ్చు. డాక్టర్ శారద చేస్తున్నటువంటి సామాజిక సేవలను లబ్ధిదారులే వాళ్ళ మనసులో హత్తుకొని మా డాక్టర్ ని మేము ఘనంగా సన్మానించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చి, సోమ సుందరపాలెం, తేలప్రోలు, నందివెలుగు కూచిపూడి బీసీ కాలనీ, చినరావూరు, వైకుంటపురం మొదలగు ప్రాంతాల నుండి లబ్ధిదారులందరూ శనివారం పెన్షనర్స్ హాల్ నందు డాక్టర్ శారద ని ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, డాక్టర్ శారద వలన మా ఆరోగ్యం పూర్తిగా బాగుపడిందని, మాకు ఉచితంగా స్కానింగ్లు, రక్తపరీక్షలు, మందులు అందజేస్తున్నారని మేము డాక్టర్ శారద కి ఎన్ని జన్మలెత్తిన రుణము తీర్చుకోలేవని అందుకే మా తరఫున ఈ చిరు సత్కారం ఏర్పాటు చేసుకున్నామని తెలియపరిచినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎంఈఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సభ అధ్యక్షులుగా శ్రీదేవి వ్యవహరించారు. వారితోపాటు వివిఎస్ఆర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.రాజేశ్వరి, గోల్డ్ షాప్ దీప్తి పాల్గొన్నారు. ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, డాక్టర్ శారద చేస్తున్నటువంటి సేవలను వెలకట్టలేని, మీరందరూ ఈ విధంగా ఆమె రుణం తీర్చుకోవటం చాలా సంతోషకరమని కొనియాడారు. సన్మాన గ్రహీత డాక్టర్ శారద మాట్లాడుతూ, మీఅందరూ ఆరోగ్యంగా ఉండి వాడుతున్న మందులను కూడా వదిలేసినాడు నాకు నిజమైన మహిళా దినోత్సవం అని మీ ఆరోగ్యం కొరకు అహర్నిశలు మేము కృషి చేస్తూ ఉంటానని తెలియపరిచినారు. ఈ సభకు వచ్చిన మహిళలు, డాక్టర్ శారద వల్ల పొందిన ఆరోగ్య సౌకర్యాలను సభావేదికంగా పంచుకున్నారు. మాకు 50 వేల రూపాయలు ఖరీదు కలిగిన వైద్యాన్ని ఉచితంగా చేశారని పలువురు మహిళలు తెలిపారు.

## 30 ఏళ్ల సుదీర్ఘ సేవలు.. సురేష్‌కు ఘన సన్మానం

**బాపట్ల, మార్చి 7, ప్రభాతవార్త:** న్యాయశాఖలో ముప్పై ఏళ్ల పాటు అప్రతిహత సేవలు అందించి, జూనియర్ అసిస్టెంట్‌గా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన పల్లపోలు



సురేష్‌ను బాపట్ల జ్యుడీషియల్ స్టాఫ్ మరియు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. శనివారం సాయంత్రం పట్టణంలోని ఏపీ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ సురేష్ తన వృత్తి జీవితంలో అత్యధిక కాలం (32 ఏళ్లు) ఒకే చోట అత్యంత క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడం అరుదైన విషయమని కొనియాడారు. కేవలం విధుల్లోనే కాకుండా, ఉద్యోగ సంఘం నేతగా కూడా ఆయన ముద్ర వేశారని గుర్తు చేశారు. సేవా పథం: గత 15 ఏళ్లుగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ ట్రెజరర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేని అన్నారుఆయన పనితీరు తోటి సిబ్బందికి, ముఖ్యంగా యువ ఉద్యోగులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, ఉపాధ్యక్షురాలు కె. వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు. వీరు సురేష్‌ను దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జ్యుడీషియల్ సిబ్బంది రాజేశ్వరి, రవికుమార్, జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**రేపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలను గౌరవించిన చోట దేవతలు కొలువై ఉంటారని సహిత విద్య జిల్లా కో ఆర్డినేటర్ మట్టా జ్యోత్స్న చెప్పారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపల్లె రసాలయ కళాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని రామకృష్ణ ఇంగ్లీషు



మీడియం పాఠశాలలో సమితి కార్యదర్శి కోడె గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ మహిళల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కుర్రా అవర్ణ, వల్లవట్ల ఐసిడిఎస్ సిడిపివో మూల్పూరు అనసూయ, వాసవీ సేవా మహిళా శిరోమణి అవార్డు గ్రహీత పొన్నూరు రామ గౌరీరామకుమారిలను ఘనంగా సత్కరించారు. మెమెంటోలనుఅందజేశారు. కార్యక్రమం లో రసాలయ కళాసమితి అధ్యక్షుడు మల్లెల రామచంద్ర రావు, సభ్యులు పివికె సాంబశివ రావు, అన్నవరపు శ్రీనివాసరావు, కె.నటరాజ్, డానియేలురాజు, డాక్టర్ యామిని ప్రియాంక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సేవించటం వల్ల యువత నిర్వీర్యం : డిఎస్పీ శ్రీనివాసరావు

**నిజాంపట్నం, మార్చి 7, ప్రభాతవార్త:** గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలు సేవించటం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే గ్రామంలోని పలు కాలనీలలో తనిఖీలు జరిపారు. డ్రగ్స్, గంజాయి ఉందనే అనుమానంతో తనిఖీలు నిర్వహించామన్నారు. యువత



మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు. గంజాయి సేవించటం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, ఇమ్యూనిటీ పవర్ తగ్గి పనిచేయలేని పరిస్థితికి వస్తారన్నారు. శరీరంలోని అవయవాలు పనిచేయని స్థితికి చేరుతాయన్నారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ ఉన్నట్లు తెలిస్తే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలులేని ద్విచక్ర మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిజాంపట్నం జడ్‌పి ఉన్నతపాఠశాల విద్యార్థులు, ప్రజలు, పోలీస్‌లచే, ప్రతిజ్ఞ చేయించారు.

## మండలంలో నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**కర్లపాలెం. మార్చి7. ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్ను వసూలు అవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కార్యదర్శులకు పంచాయతీ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు శనివారం కర్లపాలెం పంచాయతీలు ఇంటి పన్ను వసూళ్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి ఈవోపీఆర్డి శ్రీనివాసరావు తో కలిసి కర్లపాలెం పంచాయతీలోని అన్ని దుకాణాలలో తిరిగి ఇంటి పన్ను వసూళ్ల తీరుపై ఆయన పరిశీలించారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా అధికారులు వచ్చేవరకు ఆగకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటి పన్ను చెల్లించుట ద్వారా పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు మన గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా నూటికి నూరు శాతం పన్ను వసూళ్లు జరగాలన్నారు

## చిన్నారుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**రేపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు సహిత విద్య జిల్లా



కో ఆర్డినేటర్ ఎం.జ్యోత్స్న తెలిపారు. శనివారం రేపల్లెలో ఇంటి వద్ద విద్య నేర్చుకుంటున్న ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 3934 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. 250 మంది పిల్లలు పాఠశాలకు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. భవిత కేంద్రాలలో అందించే శిక్షణను స్పెషల్ ఎడ్యుకేటర్‌లు ప్రతి శనివారం చిన్నారుల ఇంటికి వెళ్లి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు జ్యోత్స్న వివరించారు.

## పిఎస్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పెదనందిపాడు మార్చి 7, (ప్రభాతవార్త) :** పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం కళాశాల పాలకవర్గ సభ్యులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా కళాశాలలో నంది పాఠశాలలో పనిచేస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. నంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేను జరపడం ఆనవాయితీగా వస్తుందని. మహిళల సాధికారత, సమాన హక్కులు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకోవడానికి ఈ రోజు ఎంతో ఘనమైనదన్నారు. ఈ దినోత్సవ ఆలోచనను మొదటగా జర్మన్ సామాజిక కార్యకర్త క్లారా జెట్కిన్ ప్రతిపాదించారు. 1910లో డెన్మార్క్ లో జరిగిన ఇంటర్నేషనల్ సోషలిస్ట్ ఉమెన్స్ కాన్ఫరెన్స్ లో మహిళల హక్కుల కోసం ప్రత్యేక దినోత్సవాన్ని జరపాలని ఆమె సూచించారు. అప్పటి నుండి ప్రపంచంలోని అనేక దేశాలు దీనిని జరుపుకుంటున్నాయి అన్నారు కుటుంబానికి మూలస్తంభం మహిళ. **సమాజ నిర్మాణంలో కీలక పాత్ర మహిళది.** విద్య, విజ్ఞానం, రాజకీయాలు, క్రీడలు, సాంకేతిక రంగాలలో మహిళలు గొప్ప విజయాలు సాధిస్తున్నారని. మన దేశంలో కూడా అనేక మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. అంతరిక్షంలో భారతీయ మహిళా కల్పనా చావ్లా. ప్రపంచ ప్రసిద్ధి బాక్సర్ మేరీ కొం. భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ. తదితర మహిళలకు గౌరవం ఇవ్వడం, సమాన హక్కులు కల్పించడం, విద్య మరియు ఉపాధి అవకాశాలు అందించడం మనందరి బాధ్యత అన్నారు. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. మహిళను గౌరవిద్దాం – సమాజాన్ని అభివృద్ధి పరచుదాం అంటూ నినాదాలు చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాలకవర్గ సభ్యులు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ లావు ఆదిశేషయ్య. అధ్యాపకులు శ్రీనివాసమూర్తి. ఆఫీస్ ఇన్చార్జి దగ్గుబాటి లక్ష్మీనారాయణ. సుజిత్. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల నాణ్యతను పెంచాలి

**కొల్లిపర, మార్చి 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సేవల నాణ్యతను పెంచాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు అన్నారు. శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగులకు సురక్షితమైన వైద్య సేవలు సరైన సమయానికి అందేలా చేయాలని



చెప్పారు. ఆరోగ్య కేంద్రాలలో శుభ్రత, భద్రత, నిర్వహణను మెరుగుపర్చాలని ఆయన ఆదేశించారు. రోగి హక్కులను కాపాడాలని రోగి సంతృప్తి చెందేలా చూడాలన్నారు. వైద్యశాల నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని బి.వి.రంగారావు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్‌లో ఎన్‌క్యూఎఎస్ కొల్లిపర సామాజిక కేంద్రాన్ని సందర్శించనుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎక్యూఎఎస్ టీం వాసుదేవ రాజు, మాధవి, డాక్టర్ సిల్కి తేజ, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ ఝాన్సీ లక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణి, డాక్టర్ మాధవిలత, మున్నంగి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీహ, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు చౌడేశ్వరరావు, సునీత, నర్సింగ్, ఫార్మసీ, ల్యాబ్, పారా మెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వెరికోస్ వీన్స్ రోగులకు ఉచితవైద్యం

**తెనాలి టౌన్, మార్చి7, ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం మరియు సుశ్రుత ఫౌండేషన్ సంయుక్తంగా ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వెరికోస్ వీన్స్ ఉచిత వైద్య శిబిరం మార్చి 9వ తేదీ సోమవారం బస్ స్టాండింగ్ అవుట్ గేట్ ఎదురుగా గల ఈ కన్వెన్షన్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటలు వరకు నిర్వహించబడునని, ఈ శిబిలంలో బుడిపెలు ఉండే నరాలు, సన్నని నరాలు, కాలి వేళ్ళకు గేయ గ్రీన్, కాళ్ల పాదాలకు పుండ్లు వాపు, వాచిన నరాలకు సంబంధించి 5000/ రూపాయలు ఖరీదువైన టెస్టులు ఉచితముగా చేయ బడునని రోటరీక్లబ్ ప్రతినిధులు తెలి పారు. ఆపరేషన్ అవసరమైన వారిని




హైదరాబాద్ తీసుకుని వెళ్లి ఉచితముగా ఆపరేషన్ చేయబడునని రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి ప్రసాద్, హైదరాబాద్ ఏసియన్ హాస్పిటల్ కోఆర్డినేటర్ మధు, తిరుమలశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జుమ్మా మసీద్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం అందజేసిన బలసాని

**పెదనందిపాడు, మార్చి 7, (ప్రభాతవార్త):** పెదనందిపాడు మండల కేంద్రంలో ఉన్న జుమ్మ మసీద్ అభివృద్ధికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ బలసాని కిరణ్ కుమార్ జుమ్మ మసీద్ పెద్దలకు పెదనందిపాడు



మండలవైస్సార్సీపీ అధ్యక్షులు షేక్ ఖాసింపీరా ఆధ్వర్యంలో లక్షరూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జుమ్మా మసీదు పాలకవర్గ సభ్యులు దాత కిరణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

**కొల్లూరు, మార్చి 7, (ప్రభాతవార్త) :** సమాజంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని కొల్లూరు అంగన్‌వాడీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత ఆదేశాలు మేరకు కొల్లూరు హైస్కూలెట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రతి బాలిక చదువు ఆరోగ్యం భద్రత స్వాలంబన అవకాశాలను సమానంగా అందించడం ద్వారా మాత్రమే సమాజం దేశం ప్రపంచం సమగ్ర అభివృద్ధి సాధించగలుతుందన్నారు. కిశోర బాలికలకు మహిళల భద్రత హక్కులు మరియు చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. అలాగే బాలికలు తమపై జరిగే అన్యాయాలకు భయపడకుండా చట్టపరంగా పోరాడాలని అవసరమైతే ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చు అన్నారు. బాల్య వివాహాలు జరిపితే సమాచారాన్ని తమకు అందుబాటులో ఉండే అంగన్‌వాడీ కార్యకర్తలకు లేదా మహిళా పోలీసులకు సమాచారాన్ని అందజేయాలన్నారు. అనంతరం కిశోర బాలికలు అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రత్నకుమారి, ఆదిలక్ష్మి, నీరజ, మాధవి, నీరజ, అరుణ, అపర్ణ, సత్యవతి, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సమాజంలో ఆడ,మగ పిల్లలు సమానమే

**కొల్లిపర, మార్చి 7, ప్రభాతవార్త:** సమాజంలో ఆడ, మగ పిల్లలు సమానమేనని ఎపిఎం రమాదేవి స్పష్టం చేశారు. శనివారం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లకు, జెండర్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా ఆడ పిల్లలను చదివించాలని చెప్పారు. ఆడ పిల్లలు చదువుకుంటే కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. చిన్న వయసులో బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. బాల్య వివాహాల వలన నష్టాలే ఎక్కువని ఆమె తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని గుర్తించాలన్నారు. లింగ వివక్ష లైంగిక వేధింపులు ఉంటే జెండర్ కమిటీకి తెలియజేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిసిలు విజయ్‌కుమార్, బుజ్జిబాబు, ప్రమీలాదేవి, టి.మధు, ఎంఎస్ఎ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యంపట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**కొల్లిపర, మార్చి 7, ప్రభాతవార్త:** మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కొల్లిపర మండల వైద్యాధికారి నీహ అన్నారు. శనివారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాల యాలలో విధులను నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచి తంగా మందు లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ ఆరోగ్యం పట్ల మహిళలు తగిన ప్రాధాన్యతనివ్వాలన్నారు. ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన గర్భాశయ, స్తన క్యాన్సర్లబారిన పడే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని ఆమె సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని నీహ చెప్పారు. వైద్య పరీక్షల ద్వారా దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నాగరాజు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యం కూటమి ప్రభుత్వ బాధ్యత

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో కేంద్రమంత్రి పెమ్మసాని,ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి టౌన్ మార్చి7(ప్రభాతవార్త):** ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ, అనారోగ్యబాధితులకి అండగా ఉండటమే కూటమి ప్రభుత్వ బాధ్యతని, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మార్చి 29వ తేదీ నుండి ఏప్రిల్ 4 వరకు




నిర్వహించబోయే ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన ఆయన ,నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20నెలల్లో,తెనాలి నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 6 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించటం జరిగిందని,రాష్ట్రవ్యాప్తంగా ఈస్థాయిలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయనిధిని అందించింది తెనాలి నియోజకవర్గంలోనేనని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి,పేదప్రజలు మధ్యతరగతి వర్గాల ఆరోగ్యంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతోనే ఇది సాధ్యమైందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఇందుకు సహకరించిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొన్నారు. ముందుగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జిల్లా వైద్యశాలలో రు.2.48 కోట్లతో ఏర్పాటు చేసిన వైద్యపరికరాలను సిఎస్ఆర్ నిధుల ద్వారా కేటాయించగా,వాటిని ఆయన పరిశీలించారు. వైద్యశాలకు ఆపరేటింగ్ మైక్రోస్కోప్ అల్ట్రాసౌండ్ మిషన్లు ఈసీజీ మిషన్లు అనస్తీసియా వర్క్ స్టేషన్లు మల్టీపెరా మానిటర్లు తదితర పరికరాలు అత్యవసరంగా ఏర్పాటు చేయాలని అధికారులు కోరగా ఓ ప్రముఖ సంస్థ వీటిని ఏర్పాటు చేసింది.మంత్రి వెంట జిల్లా వైద్యశాల సూపరిటెండెంట్ సౌభాగ్యవాణి ఇతర వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు తులసి సీడ్స్ సందర్శన

**గుంటూరు, మార్చి 7,ప్రభాతవార్త :** బాపట్ల వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ పి.హెచ్.డి., ఎమ్మెస్సీ మరియు బీఎస్సీ నాల్గవ సంవత్సరం చదువుతున్న 48 మంది విద్యార్థులు తమ పారిశ్రామిక సందర్శనలో భాగంగా




శనివారం నాడు అమీనాబాద్ లోని తులసి సీడ్స్ ఫ్యాక్టరీ ని సందర్శించారు. విద్యార్థులు తులసి సీడ్స్ లో జెర్మినేషన్, సీడ్ ప్రాసెసింగ్, ట్రీట్మెంట్, ప్యాకింగ్, రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ తదితర విభాగాలను సందర్శించారు. తులసి సీడ్స్ సిబ్బంది వారికి ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో క్రొత్త వంగడాలను సృష్టించడం లో జీవ సాంకేతిక శాస్త్ర ప్రాముఖ్యత గురించి, బీటీ ప్రత్తి విత్తనాల వల్ల రైతులకు వచ్చే ఉపయోగాలను గురించి విద్యార్థులకు వివరించారు .బాపట్ల వ్యవసాయ కళాశాల తరఫున జెనెటిక్స్ మరియు ప్లాంట్ బ్రీడింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జి.వినయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. నెహ్రూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది లాగే వ్యవసాయ కళాశాల విద్యార్థులు అనుభవ పూర్వకమైన విజ్ఞానం కోసం తులసి సీడ్స్ ఫ్యాక్టరీని సందర్శించుటం జరిగినది తులసి సీడ్స్ యాజమాన్యం వారు మరియు సిబ్బంది తమ విద్యార్థులకు ఈ విషయంలో పూర్తి సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులకు ఈ అవకాశాన్ని అందించిన తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తులసి యోగిష్ చంద్ర లకు వారు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ తులసి సీడ్స్ ఫ్యాక్టరీని సందర్శించడం ద్వారా సీడ్ ప్రాసెసింగ్, ప్లాంట్ బ్రీడింగ్ తదితర అంశాలకు సంబంధించి అనేక విషయాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నామని ఇది తమ కెర్యర్కు ఎంతో ఉపయోగపడుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# కార్పొరేషన్ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలి

## నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 7, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరపాలక సంస్థ ఉద్యోగులు అన్ని విభాగాలకు అధికారులు సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరుకావాలని నగర కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. కార్పొరేషన్కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల కోసం, వారు



ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియజేసేలా ప్రతి సెక్షన్లో కాంటాక్ట్ ఫోన్ నంబర్ తో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం అన్ని విభాగాలలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అధికారులు, సిబ్బంది పని తీరును పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా పలు ఆదేశాలు జారీ చేశారు. వాహనాల పార్కింగ్ ప్లేస్ లో పనికిరాని వస్తువులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజలు మరియు ఇబ్బందులు తెలుసుకునేందుకు ప్రతి విభాగంలో ఉద్యోగుల విధులు, కార్యాలయ సమయం, పర్యవేక్షణ అధికారి ఫోన్ నెంబర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చి నెల కావటం వల్ల పన్ను బకాయిల వసూళ్ల కోసం ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు క్యాష్ కౌంటర్లు పనిచేసేలా సిబ్బందిని విధులు కేటాయించాలని మేనేజర్కు ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయం పని సమయంలో అధికారులు, సిబ్బంది ఆఫీస్ వర్క్ కోసం బయటకు వెళ్ళాల్సి వస్తే తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేశాకే మాత్రమే వెళ్లాలని స్పష్టం చేశారు. ఆఫీస్ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులు, చెత్త, పనికిరాని, పాడైపోయిన వస్తువులు వెంటనే తొలగించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఇకనుంచి కార్పొరేషన్ కార్యాలయంలోని అన్ని విభాగాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా విధులు నిర్వర్తించాలి..**

నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ క్షేత్రస్థాయి సిబ్బంది, కార్యాలయ అధికారుల మధ్య సమన్వయం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా విధులు నిర్వహించాలని నగర కమిషనర్ కే.మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. శనివారం కార్పొరేషన్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలు, సేవలు ప్రజలకు మెరుగైన విధంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుని సమన్వయం చేసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చాల్లా ఓబులేసు, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై మాట్లాడే అర్హత వైకాపాకు ఉందా ?

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఫైర్

**గుంటూరు, మార్చి 7,ప్రభాతవార్త :** నేను గుంటూరులో పుట్టి ఇక్కడే పెరిగాను.. ముస్లిం సమాజహితానికే కట్టుబడి ఉన్నాను. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు నిరంతరం పని చేస్తున్నాం. అంజుమన్ ఇస్లామియాకు చెందిన స్థలంలో ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన టీ స్టాల్ పడగొడతామని వైసీపీ నేత నూరిఫాతిమా అంటున్నారు. ఈద్గా ప్రార్ధనల సమయంలో స్టాల్ తీసేసి మళ్లీ ఏర్పాటు చేస్తాం.. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే తామేంటో చూపిస్తాం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ ఫైర్



అయ్యారు. శనివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైసీపీ నేతల దుష్ప్రచారాలను సహించబోమని ఘాటుగా హెచ్చరించారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో జరుగుతున్న పరిణామాలపై కూలంకషంగా వివరించారు. గుంటూరు నగరంలో అంజుమన్ ఇస్లామియా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి అన్ని పార్టీలను ఆహ్వానించి మాట్లాడామని, 71.57 ఎకరాల భూమి అంజుమన్ ఇస్లామియాకు సంబంధించినదిగా గుర్తించి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. అభ్యంతరాలకు 45 రోజుల గడువు ఇచ్చారని, అందరి అభ్యంతరాలను పరిశీలించి ముస్లింలకు మేలు చేకూరేలా నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. దీనిని వక్రీకరిస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

**అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు వైసీపీకి ఉందా**

పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే ముస్తఫా గుంటూరు అభివృద్ధి ఏం చేశారో చెప్పే దమ్ము ఉందా అని ఎమ్మెల్యే నసీర్ నిలదీశారు. తాము అధికారంలోకి వచ్చాక బీఆర్ స్టేడియం అభివృద్ధికి చేశామని రూ.14 కోట్లతో మల్టీ లెవల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.11 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించామన్నారు. జీజీహెచ్ అభివృద్ధికి దాతల సాయంతో రూ.20 కోట్లు, ప్రభుత్వం ద్వారా రూ.34 కోట్లతో మాతా శిశు భవన నిర్మాణం చేపట్టామని తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రూ.3.50 కోట్ల విలువైన పరికరాలను జీజీహెచ్ కు తీసుకొచ్చామని చెప్పారు. ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం నందివెలుగు ఆర్వోబీ నిర్మాణానికి తట్టమట్టి కూడా వేయలేదని, తాము వచ్చిన ఆరు నెలల్లోనే ఎంపీ పెమ్మసాని సహకారంతో నిర్మాణం పూర్తి చేయబోతున్నామని వెల్లడించారు. 30 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మొండిగేటు సమస్య పరిష్కారం కాబోతుందని, టెండర్లు కూడా పిలిచామని తెలిపారు. వినోభా నగర్ బ్రిడ్జి ఆర్ అండ్ బీ నిధులు రూ.3.50 కోట్లతో పూర్తి చేయబోతున్నామని, అన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని వివరించారు.

# ఘనంగా మాంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు, మార్చి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్యామల నగర్ మెయిన్ బ్రాంచ్ నందు మోంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం, కల్చరల్ ఫెస్ట్2026 వేడుకలు అత్యంత వైభవంగా శనివారం యాజమాన్యం నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఫణిభూషణ్, గౌరవ అతిథిగా గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వీర్ల దీప్తి హాజరయ్యారు. ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు



సహాయపడే గుణమును పెంపొందించు కోవాలన్నారు. యాజమాన్యం పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు క్వాలిటీ విద్యను, అందుబాటు ఫీజులతో అందిస్తుందని అటువంటి విద్యాసంస్థను ప్రోత్సహించాలని కోరారు. గత కొన్నేళ్ల క్రితం గుంటూరులో మోంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను నెలగొల్పి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.వి. షెబాస్టిన్, కరస్పాండెంట్ డాక్టర్ మంజు షెబాస్టిన్ లను ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులను శాలువా, మెమెుండోలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.వి. షెబాస్టిన్, కరెస్పాండెంట్ డాక్టర్ మంజు షెబాస్టిన్, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రదర్ ఏసన్న ప్రార్థన శక్తి లక్షలాదిమందిలో ఆధ్యాత్మికతను నింపింది



**గుంటూరు విద్య మార్చి 7 ప్రభాతవార్త:** బ్రదర్ ఏసన్న ప్రార్థన శక్తి లక్షలాదిమందిలో ఆధ్యాత్మికతను నింపిందని, దేవునితో ఆయనకున్న సహవాసము ఎందరినో క్రైస్తవ నామంలో బలపరచిందని పాస్టర్ రమేష్ అన్నారు. క్రైస్తవ భక్తులు విశ్వాసులు యేసుక్రీస్తు పని వారిగా మారాలని అన్నారు. 3వ రోజు జరిగిన గుడారాల పండుగ ఆధ్యాత్మిక వాక్యోపదేశ అంశాలలో ఫాస్టర్ రమేష్ మాట్లాడారు. గుడారాల పండుగకు వచ్చిన భక్తులు క్రీస్తు ఆత్మను కలిగి సంతోషముగా నివాసాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. పని వారి మీద ఆయన తన ఆత్మను అనుగ్రహిస్తారని తెలిపారు. క్రీస్తు పని వారిగా మారాలని హితవు పలికారు. పాస్టర్లు ఇమ్మానియేల్ అనీలు, రాజశేఖర్ లు ఉదయకాల ప్రార్థనలో క్రీస్తు సందేశాన్ని అందించారు. యేసుసుక్రీస్తు మందిరముగా ప్రజలు మారాలని క్రీస్తును ఆరాధించడం వల్ల కలిగే ఆశీర్వాదములు బహుగా లభిస్తాయని పేర్కొన్నారు. ప్రార్థనతో దేవునికి సమస్యలను విన్నవించుకోవడం ద్వారా తగిన పరిష్కారం లభిస్తుందని, విశ్వాసులు విశ్వాసముతో దేవుని ఆరాధించాలని మంచి రోజులు కలుగుతాయని పేర్కొన్నారు. సండే స్కూల్ పిల్లలు ప్రదర్శించిన దైవ నృత్య రూపకాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పెద్దకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ క్రైస్తవ విశ్వాసులకు వేదికపై నుంచి శుభాకాంక్షలు అందజేశారు. శనివారం కావటం ఆదివారం మధ్యాహ్నానికి గుడారాల పండుగ ముగింపు కావడంతో గుడారాల పండుగకు వెళ్లే భక్తులతో రోడ్లు కిక్కిరిసిపోయాయి లక్షలాదిమంది తరలిరావడంతో గుడారాల పండుగ ప్రాంగణం కిక్కిరిసిపోయింది

# పరిశ్రమల స్థాపన ఒక లక్ష్యంగా విద్యార్థులు ఎదగాలి

**- ఆవిష్కర్తలకు ఆర్థిక సహకారం - రూసా నిధులను కేటాయించే ఆలోచనలో ఏఎన్యు- ఏఎన్యులో ముగిసిన 3రోజుల సమ్మిట్**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి7, ప్రభాతవార్త: కొత్త ఆలోచనలకు.. నూతన ఆవిష్కరణలకు విద్యార్థులకు రూసా ప్రాజెక్ట్ నుంచి ఆర్థిక సహకారం అందించేందుకు వర్సిటీ ప్రణాళికలు రూపొందిస్తుంది. ఈ మేరకు గడిచిన 3రోజులుగా జరుగుతున్న అకడమిక్ - ఇండస్ట్రీ సమ్మిట్-2026 ముగింపు కార్యక్రమంకు రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల స్థాపనే ఒక లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు వర్సిటీ సన్నాహాలు చేస్తుందని వివరించారు. ఎన్టిఆర్ బయో సెన్సార్స్ ప్రతినిధుల సహకారంతో జరిగిన ఈ సమ్మిట్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 62 జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకున్నామని వెల్లడించారు. ఫార్మా, టెక్నాలజీ, బయో సెన్సార్, ఇన్సూరెన్స్, హెచ్ఆర్ వంటి పలురంగాల నుంచి సంస్థలు ఈ సమ్మిట్కు వచ్చాయని వీటిని కార్యరూపంలో పెట్టి విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఏడాది మెగా సమ్మిట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ రాజా కరణం మాట్లాడుతూ సమాజంలో కుల, మత, వర్ణ, వర్గ భేదాలు లేకుండా ముందుకుసాగితే ప్రతిఒక్కరి కల సాకారమౌతుందన్నారు. ఏఎన్యు వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యోగుల నుంచి ఎల్లప్పుడూ కొత్త నైపుణ్యాలతో కూడిన పనిని కోరుకుంటారని, పరిశ్రమలు ఉద్యోగుల మధ్య నైపుణ్యదూరం తగ్గించేందుకు




ఈ సమ్మిట్ దోహదపడుతుందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ఈ సమ్మిట్ వర్సిటీ స్థితిని మెరుగుపరుస్తుందన్నారు. ఎంటర్ ప్రెన్యూర్ సెల్, ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. సమ్మిట్ కన్వీనర్ ఆచార్య పి.పద్మావతి మాట్లాడుతూ ఈ సమ్మిట్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపర్చుకోడానికి మార్గం వేసినట్లుందన్నారు. కొన్ని కంపెనీలు ఆన్లైన్ ద్వారా ఎంఓయుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు వివరించారు. రెక్టార్ నిరంతర కృషి వల్ల ఈ సమ్మిట్ సక్సెస్ అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మిట్ డైరెక్టర్లు ఆచార్య ఎస్.మురళీమోహన్, ఆచార్య సిహెచ్.లింగరాజు, కోశాధికారి ఆచార్య త్రిమూర్తిరావు, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సురేష్కుమార్, ఆచార్య వీరయ్య, సిడిఇ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, యూజిసి వర్సిటీ కోఆర్డినేటర్ ఆచార్య వై.అశోక్కుమార్లు మాట్లడారు. ఎన్టీఆర్ బయో సెన్సార్ ప్రతినిధులు ఉమామహేష్, రవి, సత్యమహాదేవ్లను వర్సిటీ సన్మానించింది.

# కెఎల్యులో సందడి చేసిన "నేను రెడీ" చిత్రబృందం

తాడేపల్లి,మార్చి 7,ప్రభాతవార్త : విభిన్న చిత్రాల యువ కథానాయకుడు కోనేరు హవీష్ ప్రధానపాత్రలో నటిస్తున్న "నేను రెడీ" చిత్రబృందం ప్రచార కార్యక్రమంలో భాగంగా వడ్డేశ్వరంలోని కెఎల్యు లో సందడి చేసింది.చిత్ర కథానాయకుడు కోనేరు హవీష్ మాట్లాడుతూ ప్రేక్షకుల ఆశీర్వాదం తనకు ఎప్పటికి ప్రేరణగా నిలుస్తుందని,మంచికథ,బలమైన భావోద్వేగాలు,వినోదం మేళవింపుతో రూపొందించిన చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని



అందిస్తుందన్నారు.పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రంగా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు హవీష్,కావ్యథాపర్లతో దర్శకుడు త్రినాధరావు ఈ చిత్రాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.చిత్రంలో ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం,వెన్నెల కిషోర్,మురళీశర్మ,శ్రీలక్ష్మీ,జిటివి గణేష్,రోహిణి,హరితేజ లాంటి ప్రముఖ నటులతో పాటు పలువురు నటీనటులు ప్రేక్షకులకు నవ్వులు పూయించేందుకు రెడీ అయ్యారని,యువతలో మంచి క్రేజీ ఉన్న సంగీత దర్శకుడు మిక్కి జె మేయర్ స్వరాలను అందించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో కెఎల్యు విసి డాక్టర్ పార్థసారధివర్మ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్లో వారం రోజులపాటు జరిగిన జాతీయస్థాయి సురభి వేడుకలకు దేశవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీలు,కళాశాలలకుచెందిన 20వేల మంది విద్యార్థిని విద్యార్థుల తమ పేర్లను నమోదుచేసుకొని ఈ వేడుకలకు హాజరయ్యారన్నారు.విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో నేను రెడీ సినిమా పాటలను ప్రదర్శించారు. కెఎల్యులో సురభి-2026వేడుకలు శనివారం అత్యంత వైభవంగా ముగిసాయి.అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.కళలకు పుట్టిల్లు ఆంధ్రప్రదేశ్,అమరావతి అని చాటిచెప్పే విధంగా జరిగిన ఈ యువజన సాంస్కృతికోత్సవాలకు కెఎల్యు వేదిక కావడం విశేషంగా మారింది.సాహిత్యం,చిత్రకళ,లఘు చిత్రాల నిర్మాణం వంటి పలు రకాల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.

# అఖిల భారత పద్మశాలి సంఘం

## జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా బాలకృష్ణ

**మంగళగిరి, మార్చి 7, ప్రభాతవార్త**



అఖిల భారత పద్మశాలి సంఘం గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా మంగళగిరి పట్టణానికి చెందిన జొన్నాదుల బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బాలకృష్ణను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బాలకృష్ణ గుంటూరు పార్లమెంట్ టీడీపీ పద్మశాలి సాధికార సమితి ప్రధాన కార్యదర్శిగా, పద్మశాలియ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పట్టణంలో 14వ వార్డు టీడీపీ బూత్ కన్వీనర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. 104 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిలభారత పద్మశాలి సంఘం తనపై నమ్మకంతో జిల్లా యువత బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో పద్మశాలి యువత ను సామాజికంగా, రాజకీయంగా చైతన్యం చేసే విధంగా పనిచేస్తానన్నారు. పద్మశాలీల అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. విజయవాడలో 8వ తేదీన జరిగే తన ప్రమాణ స్వీకారానికి పాత మంగళగిరి సీతారామ కోవెల వద్ద నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీగా బయలుదేరడం జరుగుతుందన్నారు. పద్మశాలి యువత అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొనాలని బాలకృష్ణ కోరారు.

# ఆశయాల కొనసాగింపే భాగ్యరాజుకు నిజమైన నివాళి

**మంగళగిరి, మార్చి 7, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమం కోసం, కార్మిక, కర్షక సమస్యలపై ఉద్యమించిన భాగ్యరాజు ఆశయాలను విలువలను కొనసాగించి ఆయన బాటలో ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాజధాని డివిజన్ నాయకులు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి మంచికలపూడి భాగ్యరాజు సంస్మరణ సభ శనివారం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అధ్యక్షతన నిడమర్రు లో జరిగింది. తొలుత గ్రామ పార్టీ



కార్యాలయం వద్ద భాగ్యరాజు స్తూపాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ భాగ్యరాజు విద్యార్థి ఉద్యమం నుండి ప్రారంభమై కార్మిక సంఘం నేతగా ఎదిగి ఎందరకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. భాగ్యరాజు మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటుగాని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి మాట్లాడుతూ సిపిఎం పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తూ అతి చిన్న వయసులో చనిపోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జాలాది జాన్ బాబు, వైసిపి నాయకులు నాలి వెంకటకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, పట్టణ రూరల్ కార్యదర్శులు బూరుగ వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్రా పున్నారావు, గైరుబోయిన నాగేశ్వరరావు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భాగ్యరాజు పై రచించిన గేయాలను ఆలపించారు.

# మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక సంఘం అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీరు దాసరి శ్రీనివాసరావు, గుంటూరు, నరసరావుపేట పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఆర్వీ శ్రీనివాస రావు, టి.రాఘవేంద్రరరావు, సంబంధిత గుత్తేదారులతో మాట్లాడారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



# శ్రీ దత్త వైద్యశాలలో అరుదైన హైబ్రిడ్ పద్ధతిలో బైపాస్ సర్జరీ

**నరసరావుపేట, మార్చి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ దత్త వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్సను వైద్యులు నిర్వహించారు. వివరాలను శనివారం వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హాస్పటల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు. వినుకొండ ప్రాంతానికి చెందిన జి . నాసరయ్య అను వ్యక్తి గుండెలో నొప్పి, ఆయాసం బిపి రికార్డు కాని ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ఆయనను కుటుంబ సభ్యులు శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్పించారు.డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ ని వారు సంప్రదించారు. పరీక్షలు నిర్వహించిన ఆయన గుండె పనితీరు దెబ్బ తిన్నట్లు గుర్తించారు. ఊపిరితిత్తులలో అధిక మొత్తంలో నీరు చేరడం, గుర్తించారు . అక్కడ వారం రోజులు ఐసీయూలో వెంటిలేటర్ పై ప్రత్యేక హార్ట్ ఫెయిల్యూర్ ట్రీట్మెంట్ ఇచ్చిన తరువాత యాంజియోగ్రామ్ పరీక్ష చేసారు.



మూడు రక్తనాళాలు తీవ్ర పూడికలతో పాటుగా ఎడమవైపు ప్రధాన రక్తనాళం (ఎల్ యం సి ఎ) 90 శాతం పూడిక ఉన్నట్లుగా గుర్తించారు. అత్యంత క్లిష్టతరమైన పూడికలు కావడంతో సర్జన్ ను సంప్రదించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. అయితే బిపి మెరుగు పడని కారణం చేత కార్డియాక్ సర్జన్ ఆపరేషన్ చేయడానికి నిరాకరించారు. అందువలన ప్రత్యేకమైన హైబ్రిడ్ పద్ధతిలో భాగంగా ఎల్.ఎం.కె లో 90 శాతం పూడికను బెలూన్ యాంజియో ప్లాస్టీ ద్వారా క్లీన్ చేసి ఇతర రక్తనాళాల్లో ఉన్నటువంటి కాల్షియం పూడికలను పాక్షికంగా క్లీన్ చేయడం జరిగింది. ఈ చికిత్స అనంతరం రోగి బిపి క్రమేపి మెరుగు పడింది. హై రిస్క్ బైపాస్ సర్జరీని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇలాంటి ప్రత్యేక హైబ్రిడ్ చికిత్స విధానం బహుశా పలనాటి ప్రాంతంలో ఇదే మొదటిసారి అని డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ తెలియజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి తమ రోగికి జబ్బు పూర్తిగా నయం చేసి తిరిగి మామూలు మనిషిగా ఇంటికి పంపిస్తున్నందుకు రోగి బంధువులు డాక్టర్ కృష్ణ కాంత్కి మరియు బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. డా.కృష్ణ కాంత్ మాట్లాడుతూ తనతో పాటు ఈ వైద్య చికిత్సలో డా. కపలవాయి జ్ఞానేశ్వరి, డాక్టర్ ప్రకాష్లతో కూడిన గుండె వైద్య నిపుణులు, డా. మహేశ్వరరావు ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు, డా.అశోక్ రెడ్డి మెదడు మరియు నరముల వైద్య నిపుణులు, డా.రవితేజ, డా. విజయ్, డా. నాగలక్ష్మిలతో కూడిన ఎమర్జెన్సీ వైద్య బృందం మరియు కాత్ లాబ్ టెక్నీషియన్స్ సాగర్, అశోక్, చందు, వీగి టెక్నీషియన్ నారాయణ సహకారంతో పేషెంట్ కు విజయ వంతంగా వైద్యం అందించగలి గామని, ముగ్గురు కార్డియాలజీ వైద్య నిపుణుల నిరంతర పర్యవేక్షణ తోనే ఇది సాధ్యమైందని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# శకుంతల హాస్పిటల్ లో 93 ఏళ్ల వ్యక్తికి లాప్రోస్కోపీ శస్త్ర చికిత్స విజయవంతం

**నరసరావుపేట, మార్చి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని శకుంతల వైద్యశాలలో శనివారం అరుదైన లాప్రోస్కోపీ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వివరాలను హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలియజేశారు. నరసరావుపేట పట్టణానికి చెందిన 93 సంవత్సరాల వయసు కలిగిన గంధం లోక్నాథ్ శర్మ 24 గంటల కడుపు నొప్పితో హాస్పటల్లో చేరారు అన్నారు. తీవ్రమైన కడుపు నొప్పితో ఆయన బాధపడు తున్నట్లు తెలియజేశారు. ఆయనకు సిటీ స్కాన్ పరీక్ష ద్వారా ఆరోగ్య



సమస్యను గుర్తించా మన్నారు. పేషెంట్ కు 93 సంవత్సరాల వయోభారం తో పాటు గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయన్నారు. బైపాస్ చేసి స్టంట్ కూడా వేశారని తెలియజేశారు. ఇటువంటి పరిస్థితుల్లో పొట్ట భాగంలోని అపెండెక్స్ (ఉండుకం) పగిలిపోయింది అన్నారు. దీంతో ఆయనకు తీవ్రమైన కడుపు నొప్పితో పాటు ప్రాణాపాయం సైతం పొంచి ఉందని గుర్తించామన్నారు . కుటుంబ సభ్యులకు పరిస్థితిని వివరించి, క్లిష్టమైన శస్త్ర చికిత్సను ల్యాప్రోస్కోపీ పద్ధతిలో నిర్వహించామన్నారు. డాక్టర్ విజయ్ ప్రదీప్ బృందం శస్త్ర చికిత్సలో పాల్గొన్నట్లు తెలియజేశారు. ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు లేకుండా గంధం లోక్నాథ్ శర్మ పూర్తి ఆరోగ్యంతో కోలు కోవడం జరిగిందని డాక్టర్ ఐలా శ్రీనివాస్ వివరించారు.

# శరవేగంగా గిరి ప్రదక్షిణ రోడ్డు పనులు

**వినుకొండ, మార్చి7, ప్రభాతవార్త:** కొండపైన వేంచేసియున్న శ్రీ గంగాపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం గిరి ప్రదక్షిణ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పట్టణ పుర ప్రముఖులు సలహాలు సూచనలు తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ నుండి ఏఈ శ్రీనివాసరావు ప్రత్యేక బృందంతో పరిశీలించారు. మూగచింతలపాలెం మాజీ ఎంపిటిసి ఆల అన్నయ్య మాట్లాడుతూ



సీనియర్ బిజెపి జిల్లా నాయకులు మేడం రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పురాణ ప్రాశస్త్యం కలిగిన మన రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించినగుంటూరు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బాబా వారి శిష్య బృందం శ్రీ జెట్టి శ్రీనివాసరావుని జాజుల మాల్యాద్రిని ప్రత్యేకంగా అభినందించారు. పుణ్యప్రదమైన కార్యక్రమంలో కొబ్బరి కాయ కొట్టే అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వినుకొండ గ్రూపు దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ శివలింగ ప్రసాద్, మిత్రబృందం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎలవర్తి పాపయ్య, విశ్వహిందూ పరిషత్ భద్రయ్య, కనువాల వెంకటేశ్వర్లు పిచ్చయ్య పాల్గొన్నారు.

# 12స్పినింగ్ మిల్లులలో పోలీసులు కార్డన్ సర్చ్

**యడ్లపాడు, మార్చి 7, ప్రభాతవార్త :** మండల పరిధిలో ఉన్న మొత్తం 12 స్పిన్నింగ్ మిల్లులలో నర్సరావుపేట డిఎస్పి హనుమంతరావు అధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ ఏర్పాటు చేయబడిన వజ్రాపహార్ యాప్ తీసుకు రావటం జరిగిందని, ఇందులో గంజాయి, మాదకద్రవ్యాలు, యక్స్ ప్లోజివ్ తదితర వాటిపై దృష్టి సారించటం జరిగిందన్నారు. ఎక్కడా ఎటువంటి మత్తు



సందర్భంగా డిఎస్పీ హనుమంతరావు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ డీపీ మరియు పల్నాడు జిల్లా ఎస్పీ అదేశాలను సారంగా వివిధ హోదాలలో ఉన్న ఉన్నత స్థాయి పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 115మంది పాల్గొన్నామని, 12మిల్లులలో ఒకేసారి సర్చ్ చేసేవిధంగా 12 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రతి మిల్లులో ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని, ప్రతి మిల్లులో వంద నుండి నూట యాభై గృహాల వరకు ఉన్నాయని, సిబ్బందికూడా రెండు వందల నుండి వెయ్యి వరకు కార్మికులు ఉన్నారన్నారు. ప్రభుత్వం నూతనంగా పదార్దాలు లభించలేదని, గత కొంత కాలం క్రితం స్ధానిక రూరల్ సిఐ సుబ్బనాయుడు తన సిబ్బందితో సర్చ్ చేసి మత్తు పదార్దాలు వాడే వారిని గుర్తించి అరెస్టులు చేయటం జరిగిందని, అసమయంలో కొంతమంది విద్యార్దులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. దాని కారణంగా కొంత మార్పు రావటం వల్లనే నేడు నిర్వహించిన తనిఖీలలో ఎటువంటివి లభించలేదన్నారు. ఎక్కడైనా ప్రజలు ఇటువంటి మత్తు పదార్దాలు గుర్తించితే వెంటనే స్దానిక పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

## ఘనంగా మిట్టపల్లి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

యడ్లపాడు, మార్చి 7, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మిట్టపల్లి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ టీం అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వి మాధురి మరియు ఎ మాలతి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. విద్య, విజ్ఞానం, సాంకేతిక రంగాలలో మహిళలు ముందంజలో నిలుస్తూ దేశ అభివృద్ధికి కీలకంగా మారుతున్నారని అన్నారు. మహిళల సాధికారతకు విద్య ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులు మరియు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించారు. కార్యక్రమం చివరలో మహిళల హక్కులు,



సమానత్వం మరియు స్వాభిమానంపై అవగాహన కల్పిస్తూ అందరూ మహిళలను గౌరవించాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం కిషోర్ కుమార్ ఇంన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం నాగేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి రాజకుమార్, అడ్మినిస్ట్రేటివ్ డీన్ శ్రీనివాస్ గారు, ఎవో కె సుధాకర్ బాబు గారు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ గోపిరెడ్డిని కలిసిన చిలకలూరిపేట వైకాపా పరిశీలకులు చిట్టా

**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా శ్రీ చిట్టా



విజయభాస్కర్ రెడ్డి నియమితులైన సందర్భంగా శనివారం పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. డాక్టర్ గోపి రెడ్డికి శాలువా కప్పి ,పుష్పగుచ్చం అందించి సత్కరించారు. మాజీ మంత్రి విడుదల రజనీ తో కలిసి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిట్ట విజయభాస్కర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా ఆయనకు భవిష్యత్తులో పార్టీ మంచి అవకాశాలను కల్పిస్తుందని తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ, మార్చి7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. మహిళల అభ్యున్నతికీ, సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.



# అక్షరశక్తికి స్త్రీ శక్తి పురస్కారం

## యడ్లపాడుకు చెందిన డాక్టర్ పోపూరి అనంతలక్ష్మి ఎంపిక

**యడ్లపాడు, మార్చి 7, ప్రభాతవార్త :** కార్పొరేట్ చదువుల ఆర్భాటం లేదు.. ప్రచార హోరు అసలే లేదు.. కానీ లక్ష్యం మాత్రం అత్యున్నతం. బట్టీపట్టే మూస విద్యకు స్వస్తి పలికి, గ్రామీణ ప్రాంత నిరుపేద చిన్నారులకు అంతర్జాతీయ స్థాయి బోధనను చేరువ చేస్తున్న విద్యావేత్త అనంతలక్ష్మిని అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక అందించే ప్రతిష్ఠాత్మక స్త్రీశక్తి అవార్డు వరించింది. సమాజ వికాసంలో మహిళల పాత్రను అభినందిస్తూ క్లారా జెట్కిన్ స్ఫూర్తితో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 32 మంది ధీరవనితలను ఈ అవార్డు ఎంపిక చేయడం గమనార్హం. యడ్లపాడు సమీపంలోని చవిటి చెరువు వద్ద విద్యావనం పాఠశాల వేదికగా ఆమె సాగిస్తున్న నిశ్శబ్ద విద్యావిప్లవానికి గుర్తింపుగా జేవీవీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. అంతర్జాతీయ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్యను 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పేద చిన్నారులకు నామమాత్రపు ఫీజుతోనే అందిస్తూ, స్వయం ఆలోచనా దృక్పథాన్ని ఆమె పెంపొందిస్తున్నారు. భవిష్యత్తులో అనాథలకు కూడా తన సేవల్ని చేరువచేసే దిశగా ప్రణాళిక చేస్తున్నారు. గతంలోనూ పలు స్వచ్ఛంద సంస్థల ప్రశంసలు అందుకున్న అనంతలక్ష్మి ఈ ఆదివారం గుంటూరు ఎన్జీవో కల్యాణ మండపంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ చేతుల మీదుగా క్లారా జెట్కిన్ పేరిట ఈ అవార్డును అందుకోనున్నారు. నిబద్ధత, నిజాయితీ కలగలిసిన ఆమె విద్యాసేవపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అనంతలక్ష్మి సేవలు మరింత విస్తృతం కావాలని, మరెన్నో అవార్డులు అందుకోవాలని మండల వాసులతో పాటు ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



## వివాహ ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన అత్తిమల్ల

పెదకూరపాడు, **మార్చి 7, ప్రభాతవార్త :** స్థానిక సినిమా హాల్ సెంటర్ లో నివాసముంటున్న షేక్ మైసూర్, నూర్జహాన్ల కుమార్తె కమల్ బి వివాహ ఖర్చుల నిమిత్తం మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి అత్తిమళ్ళ రమేష్ ఆర్థిక సాయం అందించారు. తల్లిదండ్రులు లేని పేద ముస్లిం యువతికి వివాహం నిమిత్తం ఆర్థిక సాయం చేయటం



ఆనందదాయమని స్థానిక ముస్లిం పెద్దలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సిద్ధాంతాన్ని నమ్మిన అత్తిమల్ల సహాయం కోసం వచ్చిన వారికి తోడ్పాటు నివ్వడం ఆయన మంచితనం అని వారన్నారు. ప్రతి ఒక్కళ్ళు మంచి మనసుతో ఆలోచించి తల్లిదండ్రులు లేని కమల్ బికి వివాహం ఖర్చులు నిమిత్తం సహకరించాలని నాయకులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముస్లిం పెద్దలు ఉన్నారు.

## వలస కూలీల కడుపాకలి తీర్చిన

# జనచైతన్య సమితి

**పెదకూరపాడు, మార్చి 7, ప్రభాతవార్త :** పొట్టకూటికై వలస వచ్చి సమయానికి వసతులు లేక తిండి దొరికి దొరకక జీవనం సాగిస్తున్న వలస కూలీలకు జనసైతన సమితి అండగా



నిలుస్తుంది. వండి వడ్డించడమే సహాయం కాదు మిగిలిన ఆహారాన్ని సేకరించడంలో కూడా బాధ్యత వహించి వలస కూలీలకు బాసటగా నిలిచి వారి ఆకలి ని తీరుస్తుంది. ఈ సందర్భంగా జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సిద్ధాంతాన్ని నమ్మి ఈ సేవా కార్యక్రమాలు చేపట్టే అన్నారు. సందర్భంగా పరుచూరి పూర్ణ మాట్లాడుతూ బెన్ని బాబు తనకున్న దానిలో కొంత సమాజసేవకు ఉపయోగిస్తూ, నలుగురికి నీడ కల్పిస్తూ, వందల మంది ఆకలి తీరుస్తూ, మహిళలకు వృద్ధులకు గర్భిణీలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆహారానందిస్తూ మనసున్న మారాజు అనిపించుకున్నారు. బుచ్చియపాలెం గ్రామంలో జరిగిన ఓ ఫంక్షన్ లో మిగిలిన ఆహారాన్ని సేకరించి శనివారం పల్స్ కూలీలకు విందు భోజనం అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని చవి చూశారు. కార్యక్రమంలో చెన్నంశెట్టి బాజీ, వెలుతోటి అనిల్, పరగటి రాజు సర్వేపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకు నాయకత్వం దోహదం

- ఆ విధంగా ప్రోత్సహిస్తేనే అభ్యున్నతి సాధ్యం
- విశిష్ట మహిళా పురస్కార గ్రహీత ఆచార్య స్వరూపరాణి

### ఏఎన్‌యులో ఘనంగా మహిళా దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి7, ప్రభాతవార్త:** మహిళలు రాణించాలి.. అభివృద్ధి చెందాలి అంటే మాటల ద్వారా సాధ్యం కాదని ఇవ్వాల్సిన అవకాశాలు, నాయకత్వ బాధ్యతలు అప్పగించినపుడే వారిలో



సాధికారత సాధ్యమౌతుందని ఏఎన్‌యు విశిష్ట మహిళా పురస్కార (2026) గ్రహీత ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి స్పష్టంచేశారు. ఏఎన్‌యులోని సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఇ.భవాని అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా హాజరైన విశిష్ట మహిళా పురస్కార గ్రహీత ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం సాధించడానికి మహిళలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పేసింట్ టెక్నాలజీస్ ప్రవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, సిఇఒ డాక్టర్ తాళ్ళూరి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు తమలోని సామర్థ్యాలను నమ్ముకుని ముందుకు సాగాలన్నారు. భయంతో అవకాశాలను వదులుకోవద్దని సూచించారు. ప్రారంభంలో ఎదురయ్యే వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని విజయాన్ని సాధించవచ్చునని పేర్కొన్నారు. వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను ప్రదర్శించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ వేడుకల్లో స్వరూపరాణికి విశిష్ట మహిళా పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ప్రముఖ న్యాయవాధి లలిత కామేశ్వరి, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య ఎం.సురేష్‌కుమార్, తెలుగు విభాగాధిపతి ఆచార్య మాధవిలు మాట్లాడారు. విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాల 41వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య మార్చి 7 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగం సహా పలు రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరగాల్సిన అవసరం ఉందని, నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సులభతర పరిష్కార మార్గాలను అన్వేషించడమే ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రధాన లక్ష్యమని కాగ్నిజెంట్ టెక్నాలజీస్ డైరెక్టర్ ప్రశాంత్ పార్థం పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 41 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీ ప్రశాంత్ పార్థం ముఖ్య అతిథిగా, ప్రముఖ తెలుగు సినీ గాయకుడు, సంగీత దర్శకుడు మరియు నటుడు రఘు కుంచె విశిష్ట అతిథిగా, కళాశాల పూర్వ విద్యార్థి మరియు ఏఐ సాంకేతిక నిపుణులు సమీర్ ఉయ్యూరు (లండన్) ప్రత్యేక అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన అర్హులైన 449 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున మొత్తం రూ.89,80,000 విలువైన పూర్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లను అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. అలాగే వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఎండోమెంట్ క్యాష్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ 2006-2007 విద్యా సంవత్సరంనుండి ఇప్పటివరకు 3,160 మంది విద్యార్థులకు మొత్తం రూ.5,34,83,000 విలువైన స్కాలర్‌షిప్‌లను కళాశాల అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రశాంత్ పార్థం మాట్లాడుతూ చాట్ జిపిటి, గూగుల్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక టూల్స్ సాంకేతిక సమస్యలకు పరిష్కార మార్గాలను వేగంగా అందిస్తున్నాయని తెలిపారు. ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గిపోతాయనే అపోహలను విద్యార్థులు విడనాడాలని, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ హ్యాకథాన్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పరిశ్రమల్లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనవచ్చని పేర్కొన్నారు. విశిష్ట అతిథి రఘు కుంచె



మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థి జీవితంలో మరువలేని మధుర ఘట్టాలని, విజ్ఞానమే ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. అనంతరం ఆయన తన పాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్సాహభరితంగా మార్చి విద్యార్థులను అలరించారు. ప్రత్యేక అతిథి సమీర్ ఉయ్యూరు మాట్లాడుతూ భారతదేశం సాంకేతిక రంగంలో వేగంగా ఎదుగుతూ ప్రపంచవ్యాప్తంగా యువతకు విస్తృత అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకుంటోందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అతిథులను కళాశాల పాలక మండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల అడిషనల్ సెక్రటరీ వి. కుప్పుస్వామి, కళాశాల జాయింట్ సెక్రటరీ పి.గోపి చంద్, కళాశాల స్పెషల్ ఇన్వైటీలు జాగర్లమూడి సురేష్, కె.రంగారావు, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ పాలకమండలి సభ్యులు డా. కాసరనేని సురేష్ (గీతి), కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల కల్చరల్ కమిటీ ఇంచార్జ్ కన్వీనర్ శ్రీ రంగరాయ చౌదరి, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో

# మహిళాదినోత్సవ వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి7, (ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘ "ఆంధ్రప్యారిస్ మున్సిపాల్ ఎంప్లాయిస్




వెల్ఫేర్ అసోసియేషన్" వారి ఆధ్వర్యంలో శనివారం పురపాలకసంఘ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ, సమాజంలో సగభాగమైన మహిళలు ఈరోజు తమకు అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని, పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందుకు వెళుతున్నారని, తాము ఎందులోనూ తీసిపోమని నిరూపిస్తున్నారని అలాగే రాబోయే రోజుల్లో మహిళలు అన్ని రంగాలతో పాటు ముఖ్యంగా విద్య, వైద్యం, రాజకీయం మరియు అంతరిక్షం లాంటి విభిన్న రంగాల్లో తమ సత్తా చాటాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్ పర్సన్ అత్తోట నాగవేణి, కమీషనర్ రామ అప్పలనాయుడు, ఇంజనీర్ శ్రీకాంత్, సిటీ ప్లానర్ వాణి, హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు, వివిధ విభాగాల మునిసిపల్ అధికారులు, సిబ్బంది మరియు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించారు.

## నీటిసరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడండి : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి7, (ప్రభాతవార్త):** వేసవికాలం దృష్ట్యా పట్టణంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం



పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని షరాఫ్ బజార్, మాజేటి నాగేశ్వరరావు వీధి, ఇతర ప్రాంతాల్లో పర్యటించారు. నీటి సరఫరాలో ఏమైనా లోపాలుంటే, సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అనంతరం వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. మురుగు కాలువలు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ మురుగునీటిపారుదల సక్రమంగా జరిగేలా చూడాలని అలాగే కాలువల్లో పూడికలను కూడా తొలగించాలని, పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఆర్ఓ రాంప్రసాద్, మున్సిపల్ డిఈ శ్రీనివాసరావు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నారై నార్నె.నాగసాయిరామ్ కు పి.హెచ్.డి ప్రదానం చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మార్చి 7 ప్రభాతవార్త:** అమెరికా దేశం లోని నార్త్ కరోలిన రాష్ట్ర ప్రభుత్వ రంగములోని హెల్త్ డిపార్ట్ మెంట్ నందు అసోసియేట్ డైరక్టర్ గా సేవలందిస్తూ ఎన్నారై కేటగిరి క్రింద ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అచార్య కె.గంగాధర్ పర్యవేక్షణలో నార్నె. నాగసాయి రామ్ ఎఫెక్టివ్ క్లౌడ్ - బేస్డ్ డేటా మేనేజ్ మెంట్ మరియు ప్రెడెక్టివ్ అనాలసిస్ యూజింగ్ ఫెడరెటెడ్ గ్రాఫ్ - ట్రాన్స్ ఫార్మర్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్ వర్క్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను, విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ అచార్య కె.గంగాధర్ ఈ రోజు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్.అండ్.డి. సెల్ డైరక్టర్ డా.పి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. నార్నె. నాగసాయిరామ్ గతంలో ఆర్.వి.ఆర్. అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో విద్య నభ్యసించి, తదుపరి మిస్సోరి స్టేట్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను కొనసాగించి, 12 సంవత్సరాలు సాఫ్ట్ వేర్ రంగంలో అనుభవం గడించి, ఇప్పుడు పి.హెచ్.డి., పొందడం జరిగింది.



# ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగునాడుగా మార్చాలనే వాదనలను ప్రతి ఒక్కరూ ఖండించాలి

**గుంటూరు కల్చరల్, మార్చి 7, ప్రభాతవార్త :** ఈ మధ్య ఆంధ్రప్రదేశ పేరును తెలుగునాడుగా మార్చాలనే వాదనలు వినవస్తున్నాయని ఇది సరైందికాదని భారతదేశ చరిత్రలో ఆంధ్ర అనే పదం అత్యంత ప్రాచీనమైన జాతికి ప్రతీక అనే విషయాన్ని గ్రహించాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం విజ్ఞప్తిచేస్తుంది. సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్




పేరును మార్చాలనే ప్రతిపాదనల ను ఖండిస్తూ సంస్థ సభ్యుల సమావేశం తీర్మా నించింది. సమా వేశంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడు తూ భారత దేశంలో కొన్ని రాష్ట్రాల, నగరాల పేర్లు మార్చడం చూసి మనరాష్ట్రం పేరును కూడా మార్చాలని కొంతమంది భావిస్తున్నట్లుందని, ఇది మన పూర్వీకులు వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న పేరన్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. విశ్లేషకులు ఆర్.వి.సింగ రయ్య మాట్లాడుతూ తెలుగు మనభాష పేరని ఆంధ్ర అనేది జాతి, భౌగోళిక, చారిత్రక వారసత్వాలకు గుర్తింపు తెచ్చే పదమని ఈరెండూ ఒకదాని కొకటి విరుద్ధం కావన్నారు. అవి ఒకే సంస్కృతికి రెండుక కోళాలన్నారు. సమావేశంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సిహెచ్ కృష్ణారావు, సంగీత విద్వాంసులు మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# మహిళా కార్మికులకు భద్రత కల్పించి,నెలసరి సెలవులు మంజూరు చేయాలి

**రొంపిచర్ల, మార్చి 7 ప్రభాతవార్త ::** మున్సిపల్ పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన నెలసరి సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 2వ రోజైన శనివారం కొనసాగాయి. ఈ యూనియన్ జిల్లా సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్.సిలార్ మసూద్ పూల మాల వేసి దీక్షలను ప్రారంభింప చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు పట్టణ స్థాయిలో ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి మున్సిపల్ కార్మికులను సభ్యులుగా చేర్చాలని, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని అన్నారు. ప్రతి మస్టర్ పాయింట్ లో మహిళా కార్మికులకు మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని రక్షణ, భద్రతా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు, బెదిరింపులు పెరిగాయన్నారు. 2013 లైంగిక వేధింపుల నిరోధక చట్టం కమిటీలను అన్ని స్థాయిల్లో ఏర్పాటు చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలన్నారు. మహిళలకు, మహిళా కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. కాగా సాయంత్రం కార్మికులకు యూనియన్ నాయకులు సోమశేఖర్ నిమ్మ రసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. కార్మికులు జీవరత్నం, గూడా సామ్రాజ్యం, వీరకుమార్, పి నాగయ్య, నరసింహారావు, చిన్నికృష్ణ, ఖాదర్, ఖాసిం, దీక్షలలో పాల్గొనగా నాయకులు సోమశేఖర్, కిరణ్ కుమార్, వెంకట్, మురళి, చిచ్చా తదితరులు సంఘీభావం తెలిపారు.

# వాల్మీకి బోయ సంఘం అధ్యక్షునిగా సాకి బొల్లారావు

**నరసరావుపేట టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :** ఏపి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి నాయుడు, కార్యదర్శి నల్లబోతుల శ్రీకాంత్ ఆదేశాల మేరకు సంఘం నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షునిగా జర్నలిస్ట్ సాకి బొల్లారావు (బాలు) నియమితులయ్యారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బి. ఓంకార్, ఎం.బాబు శనివారం బొల్లారావును తన నివాసంలో కలిసి నియామక పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా బొల్లారావు మాట్లాడుతూ సంఘం ద్వారా వాల్మీకి పేదలకు సహాయ సహకారాలు, పిల్లలకు విద్య, హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ పెద్దలు బొల్లారావును ఘనంగా సత్కరించారు.



